మేలుకొలుపులు

మీరు వసూలుచేస్తే మేము మీకు గ్రాంటు యివ్వడం జరుగుతుందని చెప్పుతూ, ఈనాడు జరిగే సమాజవికాస కార్యక్రమాల్లో నేమి, కమ్యూనిటీ ప్రాజెక్టులలో నేమి, సెంట్రల్ సోషల్ వెల్ ఫేర్ సంఘాలకైతే నేమి, గ్రంథాలయాలు, పాఠశాలలు, హాస్టల్సు మున్నగువానికైతే నేమి ఇదే ప్రధానసూత్రంగా పెట్టుకున్నారు. ఇది బోలెడు అసత్యవాఙ్మయసృష్టికి హేతువవుతున్నది. ఒక గ్రామంలో ఒక మాతాశిశు సంరక్షణాలయమో, ఒక వయోజన పాఠశాలో ఒక గృహపరిశ్రమల శాఖో పెట్టారనుకుందాము వీని నిర్వహణకు నెలకు రెండు వందలు మీరు వసూలుచేస్తే మేము రెండువందలు యిస్తామంటారు ప్రభుత్వం. ఒక గ్రామంలో నెలకు రెండు వందల రూపాయలు పుట్టించగలిగితే నాలుగువందలు పుట్టించడం కష్టంగాదు. కాని యిది చాలా కఠినమైనపని కాగా ఈ రెండువందల గ్రాంటుకోసం మరి రెండు వందలకు విశ్వామిత్రసృష్టి చేయవలసి వస్తున్నది చేయలేనివాళ్ళకు ఆ సహాయం అలభ్యంగానే ఉండిపోతున్నది అందువల్ల కొత్తసెంటర్లు తెరవడమే దుర్లభమవుతున్నది మేమిచ్చినంత సొమ్ము మీరిచ్చి తీరవలె; దానికి లెక్కలు చూపవలెననడం మొండిచేతివాడికి నువ్వులు తినడం నేర్పినట్లున్నది అట్లా కాకుండా నెలనెలకుగాని వార్షికంగాగాని ఒక సంస్థకు తామీయదలచుకున్నదేమో యిచ్చి ఈ ద్రవ్యంతో మీ సంస్థను నడపండని నిక్కచ్చిగా చెప్పివేస్తే వాళ్లు చేయగలిగినది చేసిచూపి మిగతా సహాయం గ్రామస్థులవల్ల పొందడానికి అవకాశం ఉంటుంది వానికైనా జమాకర్చుల పరిశీలన తమ ఉద్యోగులకు ఉండనే ఉంటుంది ఈవిధంగా అయితే అనేక సంస్థలు నిజమైన వాతావరణంలో పెరిగి వృద్ధిలోకి వస్తాయి. ప్రభుత్వం యీ సత్యాన్ని ఎంత త్వరలో గ్రహిస్తే ప్రజాహిత సంస్థల కంత అభివృద్ధి, ప్రజల కంత మేలూ త్వరలో కలుగుతాయి ★

ప్రసిద్ధమైన నంజనగూడు పండ్లపొడి వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్మస్ కస్తూరి మాత్రలు, సీసా 0-6-0
కర్జక్ గోరోజన మాత్రలు.. ,, 0-8-0
బాలక్స్ విరేచనమగుటకు మాత్రలు.. ,, 0-6-0
మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కెమికల్స్, బందరు రోడ్డు, మద్రాసు-1. విజయవాడ.

వనితాలోకం:

మగవాడి శాసనం

ఓగేటి శివరామకృష్ణ

ఆఫీసునుంచి వస్తూనే, నేరుగా వంట గదిలోకి వెళ్ళాడు బ్రహ్మం.

సుమిత్ర రాత్రి వంటకు, కూరతరుగుతూంది.

'ఏయ్'

—సుమిత్ర తల యెత్తిచూసింది.

'ఇకమీద నువ్వు వాళ్లయింటికి వెళ్ళడానికి వీల్లేదు!— శాసించే ధోరణిలో అన్నాడు బ్రహ్మం

'ఎవరింటికి?—' ఆశ్చర్యపోతూ ప్రశ్నించింది సుమిత్ర

'ఆ రామమోహన్ గారింటికి'

'ఏం?—ఆదుర్దాగా అడిగింది సుమిత్ర...

రామమోహన్.. తన భర్తకు ప్రియస్నేహితుడే! ఒక్కప్పుడు వాళ్లయింటికి వెళ్లమని చెప్పిందికూడా భర్తే; వాళ్ళతో కల్పిత బంధుత్వాలు సహితం యేర్పాటుచేసింది అతడే.. మరి.. 'ఏం? ఏమిటి—అది నా యిష్టం... నా యిష్టప్రకారం నడుచుకోటమే నీపని... తెలిసిందా?—' అన్నాడు తీవ్రంగా బ్రహ్మం.

'అది కాదండీ మీరే '— సుమిత్ర యింకా యేమో చెప్పబోతూంది—కాని బ్రహ్మం అడ్డుతగిలి; 'మీరూ లేదూ నేనూ లేదు; నేను యేం చెప్పానో అలా జరగవలసిందే'—అన్నాడు.

'మీ యిష్టప్రకారం నే చేస్తానుగాని... ముందు కారణం యేమో చెప్పండి, ఒకప్పుడు—వాళ్ళింటికి వెళ్లమని—వాళ్లతో కల్పిత బంధుత్వాలు యేర్పాటుచేయమనీ మీరేగా చెప్పారు మరి నేడు హఠాత్తుగా.' సుమిత్ర యింకాయేమో అనబోతుండగానే.. అడ్డువచ్చి 'ఛస్ నీకు బుద్ధిలేదు'— అన్నాడు బ్రహ్మం

'ఏం?'

'నే చెప్పిన ప్రకారం నడుచుకుంటానని అనక—వెగవ గొణుగుడు గొణుగుతావేం గుకూ?—

'ఏం గొణిగానేమిటి?'— కోపంతో అంది సుమిత్ర... అప్పటికామె కూర తరగటంగూడా పూర్తయింది!

'అదే...'—అంటూదగ్గరకువచ్చి చెంపమీద ఛెళ్లున వేశాడు బ్రహ్మం.

సుమిత్ర కళ్ళల్లో నీళ్లు తిరిగాయి!

'అనవసరంగా నన్ను కొట్టారు!'

'యెదిరించినప్పుడు .. కొట్టరు.. ముద్దు పెట్టుకుంటారు—' వ్యంగ్యంగా నవ్వుతూ అన్నాడు బ్రహ్మం

"ఏం ఎదిరించానేమిటి?'

"అదే యెదిరింపు... అనవసరంగా ఒకమాటకు పదిమాటలు యెందుకు అనిపిస్తావ్?'

"ఏం అనిపించా నేమిటి... ఇదివరకల్లా అతడితో మీరుమాటాడేవారు కనుక—యిప్పుడు అడగటంజరిగింది.. ఆ మాత్రానికే '– తిరిగి కళనీళ్లు తెచ్చుకుంది సుమిత్ర

'నాకు మాటాడుట యిష్టంలేదు!'

'బాగుంది నే కారణం అడిగాను!'

'నీకు చెప్పవలసిన అవసరంలేదు!'

'మీ మాటలు శాసనంగా భావించి ఆచరించవలసిన అవసరం నాకుమాత్రం వున్నదేం?' - ఉక్రోషంతో అంది సుమిత్ర

'ఆ... నా భార్యవైనందుకు, నా చేత మెళ్లో తాడు కట్టించుకొన్నందుకూ - నా మాటలు శాసనంగా భావించి, ఆచరించవలసిన అవసరం నీకు పూర్తిగావుంది. తెలిసిందా..' వ్యంగ్యంగా నవ్వాడు... బ్రహ్మం.

'సరే.. అయితే ఆడపుట్టుక పుట్టాక-అయ్యల అనుగ్రహంకోసం, వారివారి యిష్టాలప్రకారం నడుచుకుంటూనే వుండాలిగా' - అంది చేసేదిలేక సుమిత్ర

'ఆ.. అలా దారికిరా... ముందుగానే అలా దారికివస్తే. చెంప ఛెళ్లుమనేది కాదుగా'—అని నవ్వాడు బ్రహ్మం!

'మరి ఒకవేళ వాళ్ళు మనింటికివస్తే-'

'వచ్చినా పెద్ద అవసరం వస్తేగాని మాటాడడానికి వీల్లేదు..'

'ఏం అని వాళ్లడిగితే' - ఎలాగయినా భర్తచేత కారణం బయట పెట్టిద్దామని - ఆ ప్రశ్న వేసింది సుమిత్ర...

ఆ ప్రశ్నకు సరియైన జవాబు చెప్ప-

తనయొక్క తెలివితక్కువతనాన్ని బయట పెట్టుకోటం బ్రహ్మానికిష్టంలేదు అందువల్ల "ఆ ప్రశ్నకు నువ్వు జవాబు చెప్ప నవసరం లేదు!"

'వాళ్లు వేధిస్తే.'

'వేధించినా సరే వాగించినా సరే... నువ్వు - అంతగా పెద్ద అవసరంవస్తేనే వాళ్లతో మాటాడాలి. లేకుంటే హితవుగా మాటాడడానికి వీల్లేదు తెలుసా..." కొంచెం మార్చి అన్నాడు బ్రహ్మం

'అలాగే!' - అంది సుమిత్ర

'ఇంకా... వేధించి మాటాడించే సమయంలో సహితం యేవో మాటలతో వాళ్లను దప్పిపొడవాలి...'

'అయ్యో...'

'నోరు ముయ్యి; నేను నీ మొగుణ్ని - నా యిష్టప్రకారం నువ్వు నడవాలి!'

'మీ యిష్టప్రకారం నడవటానికి నా కభ్యంతరం లేదు - కాని పుల్లనే మాటలతో వాళ్ళను దప్పిపొడిచి అనవసరంగా దెబ్బలాటలు తెచ్చిపెట్టుకోమంటారా?'

'ఏం తెచ్చుకుంటే నేం? వాళ్లు మనతో వియ్యం పొందబోతున్నారు గనుకనా'—

'ఇక మీ యిష్టం' - అంది, సుమిత్ర... పొయిమీదవున్న అన్నం గిన్ని దింపుతూ!

'జాగ్రత్త నే చెప్పినట్టుగా నడుచుకోక పోయావా.. వీపు మాడిపోతుంది'— అంటూ అక్కడనుంచి వెళ్లిపోయాడు బ్రహ్మం

సుమిత్ర ఆలోచిస్తూ, కూర పొయిమీద వేసింది .

* * *

ఏదిమంచో యేది చెడ్డో తెలుసుకోగల శక్తి సుమిత్రకుంది ... అంతవరకూ అన్యోన్యంగా వుంటున్న రామమోహన్ గారి కుటుంబంతో సంబంధం త్రెంచుకోవటం ఆమెకు యిష్టంలేదు కాని - హిందూ సాంప్రదాయాల ప్రకారం - భర్త ఆజ్ఞ ప్రకారం నడుచుకుపోవాలనే ఆమెతలంపు మంచి చెడ్డలు నిర్ణయించే విచక్షణాజ్ఞానం తనకున్నా - స్త్రీకనక దాన్ని తానుపయోగించగూడదని ఆమె తలంపు . ఆ తలంపు మూలకంగానే - అప్పుడప్పుడు స్వాభిమానంమూలకంగా - భర్త అన్నగారిని నడిచినప్పుడు యెదిరించినా - అతడు గట్టిగా కేకలు వేయటంతో గాని - వీపుకు బుద్ధి చెప్పటంతో గాని ఆమె తగ్గిపోతూంటుంది; భర్త యిష్టప్రకారం నడుచుకుంటూంటుంది..

రామమోహన్ గారికుటుంబంతో మాటాడొద్దని చెప్పినసందర్భంలోగూడా అంతే!

కొత్తగా, ఆ వూరు బదిలీ అయి వచ్చారు...ఎక్కడా కొంపలు దొరకలేదు ... ఏదో పెద్ద బంధుత్వం కలవాడిలాగ రామమోహన్ తమను వాళ్ళింటికి ఆహ్వానించాడు; తమకు యిల్లు దొరికేంతవరకూ - వాళ్లింట్లోనే తాము గడుపుత...నిజానికి - అద్దెయిల్లు దొరకటం చాలా కష్టం అవుతున్న ఆ సమయంలో - తమ ప్రయత్నం వల్ల యిప్పుడు వుంటున్న అద్దె వాటా దొరికిందని - తనభర్త సైతం ధైర్యంగా చెప్పలేడు...తనభర్త యేంచేయటానికీ తోచక తికమకపడుతూంటే గదా - రామమోహన్ తన పొరుగువాళ్లయిన ఆ యింటివాళ్లను మంచిచేసుకొని-'తమయిల్లు అద్దెకివ్వటానికి వీలుండదు' - అని కచ్చితంగా చెబుతున్నా - బ్రతిమాలి పదిరూపాయల అద్దెకే యిప్పించుత? అసలు యిల్లు దొరకటమే కష్టంగా వున్నప్పుడు పదిరూపాయలకు యిల్లెవరిస్తారు గనుక? అందులోనూ - సమస్తసదుపాయాలూ గలయిల్లు ... మూడు గదులు . . పదిరూపాయలు. ఆ సందర్భంలో నేకదా భర్త సహితం "రామమోహన్‌కు మనమెంతో ఋణపడివున్నాం ... మనకు చక్కనియిల్లు శ్రమపడి సంపాదించి పెట్టాడు - "అని...అన్నది. ఆసందర్భంలో రామమోహన్ గర్వంతో పొంగిపోయాడా? లేదు...చిరునవ్వు నవ్వి "ఏదో నాలుగయిదేళ్లపట్టి యీ పేటలోవుంటున్నాం కనుక - ఆమాత్రం గౌరవం సంపాదించుకోగలిగాను. ఒకే ఆఫీసులో పనిచేస్తున్న మనం అన్నతమ్ములలాంటివాళ్లం ఆమాత్రం నీకు సహాయపడకపోతే-అనుభవం యెందుకు"- అనికదా అన్నాడు.

ఆనాటినుంచీ .. రామమోహన్‌మీద .. అతడి కుటుంబంమీదా తమకు గల గౌరవం అభివృద్ధి పొందింది కొత్తగా కాపురాని కొచ్చినదవటంవల్ల - కాపురం యేర్పాటు చేసుకొన్నా, యిల్లువదలి, బయటకు వెళ్లటానికి తనకు మనస్కరించేది కాదు కానయితేనేం. ప్రతినిత్యం రామమోహను తాలూకువాళ్లు యెవళ్లో ఒకళ్లు తప్పకుండా వస్తూండేవాళ్లు. పైగా - తన్నుగురించి - వాళ్లు తన భర్తకు ఫిర్యాదుగూడా చేశారు అలా చేయటంవల్లనేకదా! "అలా యింట్లో వంటరిగా యేవకపోతే ... వాళ్లింటికెళ్ళి కొంచెం కులాసాగా కాలక్షేపం చేయకూడదూ?" - అని ఆయన అన్నారు తానప్పుడు ... 'పరాయివాళ్లయింటికి వెళ్ళటానికి నాకు సిగ్గుబాబూ' - అంది నవ్వుతూ!

'వాళ్లు మనకు పరాయివాళ్లా ... ఎలాగయ్యారు! ఈసారి అలా అంటే వీపు మాడుతుంది తెల్సా—అన్నారు ..

తానప్పటికి 'సరే'—అంది...

అప్పటినుంచి నెమ్మదిగా వాళ్లింటికి వెళ్ళటం అలవాటు చేసుకొంది రాకపోకలు పెరిగాయి... పిలుపుల్లో వరుసలుగూడా యేర్పడ్డాయి... అత్యంత సన్నిహితంగా మసులుకుంటూ—పెద్దవాళ్ళులేని లోటు కనపడకుండా మసులుకుంటున్నారు; కానీ నేటికి—యిలాగయింది...

అత్యంత అన్యోన్యంగా మసులుకుంటున్న —రామమోహన్ గారి కుటుంబంతో సంబంధం తెగతెంపులు చేసుకోనిశ్చయించాడు భర్త...కారణం యేమో తనకు తెలియదు...ఏమయినా— కొద్దికాలంలోనే ఆప్యాయతతో యేర్పరుచుకొన్న అన్యోన్యతను ఛేదించుకొని దూరంగా వుండటం తన కిష్టంలేదు. వాళ్ళతో మాట్లాడకుండా— మాట్లాడినప్పుడు సూటిపోటి మాటలతో జవాబులివ్వటం—తనకు హృదయపూర్వకంగా యిష్టంలేదు...వాళ్లతో సన్నిహితంగా వుండటమే తన కోరిక—కాని భర్త ఆలాశాసించాడు—వాళ్ళింటికి వెళ్ళటానికి వీల్లేదు. వాళ్లు తమయింటికి వచ్చినా— మాట్లాడడానికి వీల్లేదు ఒకవేళ అదే పనిగా పదిమాటలు మాట్లాడితే - సూటిపోటీగా - మనస్సును నొప్పించగలిగేలా తానొక్కమాట మాత్రం మాటాడాలి. ఇది భర్త తనకిచ్చిన వుత్తరువు; శాసనం-భార్యగా- తానుదాన్ని ఆచరణలో పెట్టాలి...

ఈవిధంగా ఆలోచించేసరికి - సుమిత్ర కళ్ళల్లో నీళ్లు తిరిగాయ్...కాని ఆడది ఏం చేస్తుంది?

* * *

రెండుమూడు రోజులు గడిచాయ్...

ఆ రెండుమూడు రోజుల్లోనూ సుమిత్ర వీధి గుమ్మం కదల్లేదు...ఎప్పుడో చెరువుకు నీళ్ళు తెచ్చుకోవటానికి వెళ్ళటం మినహాయిస్తే

సుమిత్ర రాలేదని .రామమోహన్ కుటుంబంలో వాళ్లు రాలేదని చెప్పటానికి వీల్లేదు ..ఆ మర్నాడే...అంటే ..బ్రహ్మం భార్యను శాసించిన ....మరునటిరోజే . రామమోహన్ చెల్లెలు యేదో వస్తువుకై వచ్చింది ... ఇంట్లోవున్నా - భర్త ఆజ్ఞననుసరించి, లేదని కసరిపంపించింది సుమిత్ర, ఆ మధ్యాహ్నం...రామమోహన్ తల్లి వచ్చింది...ఆమె పెద్దది ... యింతవరకూ సుమిత్ర- మంచి గౌరవం ఆవిడ యెడల చూపించింది కాని - నేడు భర్త ఆజ్ఞతో - ఆవిడతో సహితం - గౌరవం యివ్వకుండా యిష్టమొచ్చినట్లుగా ప్రవర్తించింది ..

'ఇదేమి టమ్మాయ్ ..ఈరోజు నీధోరణి

★ మగవాడి శాసనం ★

తమాషాగా వుంది' - అందావిడ అమాయకంగా!

'ఇంకా తమాషాగా వుంటుంది' - అంది సుమిత్ర బిగటుగా!

మరా ముసలావిడకు - అక్కడ కూర్చో బుద్ధిపుటలేదు ..

'వెళతా నమ్మాయ్!' - అంటూ లేచిందావిడ !

'ఇప్పుడిక్కడ మిమ్మల్ని కూర్చోమన్న దెవరు?' - అంది సాగతీసుకుంటూ సుమిత్ర .

'ఎవరూ అనలేదమ్మా.. నాకు నేనే వచ్చాను!—'అంటూ ముసలావిడ...పాపం ముఖం చిన్నదిచేసుకొని వెళ్ళిపోయింది!

త్వరగా నురగను తెచ్చు సన్‌లైట్ బాదకుండ
తెల్లగాను మరియు ప్రకాశవంతముగాను ఉతుకును



నేను అదృష్టవంతుడను ఎందుకనగా నా భార్య సన్‌లైట్ సబ్బుతో నా బట్టలను ఉతికి రక్షించును సన్‌లైట్ యొక్క చాల ఎక్కువైనటువంటియు, త్వరగా పనిచేయునటువంటియునైన నురగ మలినమునంతటిని బట్టలను బాదకుండ పోగొట్టును ఈ విధముగా నా బట్టలు చాల కాలముండును. అందువలన నా ఖర్చు తగ్గును.

మీరు సన్‌లైట్ సబ్బుతో బట్టలను సులభముగా ఉతుకుటచే మీకు ఎక్కువ తీరిక ఉంటుంది సన్‌లైట్ యొక్క చురుకైన నురగ మలినమును బయటికి తరిమివేసి రంగు బట్టలను మిక్కిలి ప్రకాశవంతముగా జేయును



S. 220-X52 TL

ఇండియాలో తయారుచేయబడినది

ఆవిడ అలా వెళ్ళింది. సుమిత్ర కళ్లల్లో నీళ్లు నిల్చాయి 'పాపం...ఆ ముసలావిడ నెంతబాధపెట్టాను'—అనుకున్నదామె...

కాని యింతల్లో బ్రహ్మంవచ్చాడు... 'వస్తూనే.. ఎందుకూ కన్నీళ్లు?' -అని అడిగాడు...

'మీ ప్రభావమే...మీ ఆజ్ఞ శిరసావహించాను; పాపం ఆ ముసలావిడతో యిష్టమొచ్చినట్లుగా మాటాడాను; ఆవిడ ముఖం చిన్నబుచ్చుకొని వెళ్ళిపోయింది - అంది సుమిత్ర కన్నీళ్ళు తుడ్చుకుంటూ!

'మంచిపని చేశావ్!' - అని నవ్వాడు వ్యంగ్యంగా బ్రహ్మం...

'ఇంతకీ వాళ్లు చేసిన తప్పిద మేమిటో-'

'నోరు మూసుకో......లేకుంటే దవడ పేలుతుంది'—అన్నాడు బ్రహ్మం.. సుమిత్ర తగ్గిపోయింది ..

* * *

మర్నాడు చెఱువునుంచి నీళ్లు తెస్తూంటే ..వెనకనే.. ...'సుమిత్రా' అంటూ కమల కేక వేసింది......క్రిందటి దినమే...ముసలమ్మ మనస్సును పాడుచేసిన సుమిత్రకు - కమలతో మాటాడి, ఆమె మనస్సు సహితం బాధపెట్టటం యిష్టం లేదు. అయితే - యీమధ్య.. భర్త ఆజ్ఞాపించినది మొదలు యీనాటివరకూ - రామమోహన్ భార్య కమలను కలుసుకోవటం జరగలేదు .నేడు. జరిగింది .

కమలతో మాటాడటం యిష్టంలేక - వడివడిగా వెళ్ళిపోయింది సుమిత్ర...కాని - మరుసటి బిందెనీళ్లు తీసుకురాబోయే సమయంలో కమల...సుమిత్ర నడ్డంకొట్టింది ..

'ఏమమ్మా ..నామీద యెందుకూ నీ కంత కోపం?'

'కోపం లేదు.. గీపం లేదు...ముందు అడ్డు తప్పుకో' - అంది తీవ్రంగా సుమిత్ర. ఈ కర్కశత్వం భర్త శాసనం ఆమెలో ప్రవేశపెట్టింది!

'నువ్వు కారణం చెబితే గాని కదిలేది లేదు!' - ప్రేమ ఒలకబోస్తూ అంది కమల!

'మోటుతనం బాగుంది!'-అంది సుమిత్ర తిరిగి!

'మేము మోటువాళ్లం.. పోనీ కానీ... మేం చేసిన తప్పిద మేమిటో చెప్పవూ?-' అమాయకంగా, కళ్లనీళ్లు పెట్టుకు అడిగింది కమల

'కారణం!' - ఏదో వున్నట్లుగా...వెకిలిగా నవ్వింది సుమిత్ర.

కమల మరోవిధంగా వూహించింది... 'ఏమిటమ్మా—మేం యేమయినా పెద్ద తప్పు చేసివుంటే క్షమించు' - అంది కళ్లనీళ్లతో కమల...నిజంగా యీ పట్టు...సుమిత్ర కళ్ళల్లో సహితం నీళ్లు తిరిగాయి.. ఇప్పటికి వాళ్ళ కుటుంబాన్ని అనేకవిధాలుగా బాధపెట్టినందుకు - ఆమె మనస్సు బాధపడుతూంది ఇంకా యేం నూటిపోటి మాటలునిష్కర్షగా అని వాళ్ళ మనస్సులు బాధపెడుతుంది ..... మరి బాధపెట్టటం ఆమె కిష్టం లేదు. కానయితే - యేదో జవాబుచెప్పకుంటే కమల తన్ను వదలదు...

'ముందు తప్పుకో - ఎలాగో అనకలిగింది సుమిత్ర—

'ముందు కారణం చెప్పు!—

'ఏంచెప్పకలుగుతుంది సుమిత్ర? ఏలాగో 'శాసనం' - అనకలిగింది...

'శాసనం యేమిటి?'

'ఆయన మీతో యిలా వుండమన్నారు!' - అంది సుమిత్ర కళ్లనీళ్లు పెట్టుకొని. .

—'అప్పటికే అన్ని సంగతులు గ్రహించిన దానిలా:' మీఆయన యిలా వుండమన్నారా?' - అని ఆశ్చర్యపోతూ అడిగింది ..

'ఊ' - అంది సుమిత్ర—

'నా కిప్పుడంతా అర్థమయింది' - అని దారి యిచ్చింది కమల.. కారణం యేమో తెలుసుకోవాలని కుతూహలం సుమిత్రకు కలిగింది కాని.. నిష్కర్షగా మాటాడిన తాను యే మొఖంపెట్టుకొని అడగ్గలుగుతుంది.

ఆలోచిస్తూనే యింటికి వచ్చేసింది...

'ఏం యింత ఆలస్యం అయింది?' - గర్జిస్తూ అడిగాడు బ్రహ్మం...

'దార్లో కమల కన్పించింది ఏదోమాటాడించబోయింది!' ఏలాగో ఆ నూటిపోటి మాటలని, తప్పించుకొని బయటపడ్డాను' అంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది సుమిత్ర...మంచిపనిచేశావ్ ..అంటూ .. యేమిటో ఆలోచించసాగాడు బ్రహ్మం.

* * *

తర్వాత యేం జరిగిందో యేమో సుమిత్రకు తెలియదు!

సాయంకాలం - బ్రహ్మం యింటికి వచ్చి రావటంతోటే - 'ఏయ్' - అని భార్యను కేక వేశాడు...

దొడ్లో పనిచేసుకుంటున్న సుమిత్ర వచ్చింది...

'ఒకమారు నువ్వు వాళ్ళింటికి వెళ్ళి...



వీదో పత్రిక లున్నాయట తెచ్చిపెట్టు' - అన్నాడు...

'ఎవరింటికి?'

'శ్రీ రామమోహన్ గారింటికి'

'రామమోహన్ గారింటికా?' - ఆశ్చర్యంతోటూ అంది సుమిత్ర...

'ఊ...ఏం?'

'అదికాదు——...'—సుమిత్ర యింకా యేమో చెప్పబోయింది ..కాని బ్రహ్మం పట్టించుకోకుండా 'నే వెళ్లమన్నప్పుడు వెళ్లటానికేం' అన్నాడు...

'మీరేగా ఒకప్పుడు వాళ్ళింటికి వెళ్ళవద్దనీ - వాళ్లు పల్కరించినా మాటాడవద్దనీ - మాటాడించినా - పదిమాటలకు ఒకమాట నూటిపోటిగా వదలమని చెప్పారు .. మరి'——...

'అవును ఆనాడలా శాసించాను. నేను నేనీలా శాసిస్తున్నాను... నేను నీ భర్తను...నా యిష్టప్రకారం నడవవలసిన దానవ్ నువ్వు' - అన్నాడు వ్యంగ్యంగా బ్రహ్మం.

'మీరు నా భర్తే; ఒకప్పుడు మీ శాసనాన్ని పునస్కరించుకొని - వాళ్లముఖాలు మరి చూడకూడదన్నట్టుగా - తీవ్రంగా మాటాడాను మరి తిరిగి యేముఖం పెట్టుకొని వాళ్లింటికి వెళ్లేది?'

'ఏం నే వెళ్ళమన్నానుగా!'

'నే వెళ్ళలేను ..'—అంది యేలాగో సుమిత్ర..

'వెళ్లలేవూ.. —యిప్పుడు'— అంటూ లేచి సుమిత్ర చెంప ఛెళ్లుమనిపించాడు బ్రహ్మం..

'ఒకప్పుడు వెళ్ళమన్నవారూ మీరే వెళ్ళవద్దన్నవారూ మీరే...వాళ్ళను బాధపెట్టి.. తిరిగి సిగ్గువిడచి - తగుదునమ్మా.. '—అని యే ముఖం పెట్టుకొని వాళ్ళింటి కెళ్ళేది?' - అంటూ సుమిత్ర .. దవడ రాసుకుంటూ రామమోహన్ గారింటి కెళ్ళింది:

'రా అమ్మారా...'- అని వీధిలోవున్న కమల ఆహ్వానించింది.. 'ఏమిటమ్మా... అలా దవడరాసుకుంటున్నావ్?' - అంటూ యెదురుగా వచ్చాడు రామమోహన్!

సుమిత్రకళ్ళల్లో నీళ్ళు నిల్చాయి' "ఏముంది-..అన్నీ శాసనాలు ..వెళ్లానన్నా చెంప ఛెళ్లుమంది...వెళ్లనన్నా చెంప ఛెళ్లుమంది...ఏ ముఖం పెట్టుకొని మీయింటికి రాను' - అంది...

'ఓ యివన్నీ తమ్ముడిగారి శాసనాలన్నమాట నేను తిరిగి మా యింటికెళమన్నానేమిటి?' - అన్నాడు రామమోహన్. నవ్వి, 'ఊ వెళ్లి పత్రికలు తీసుకురమ్మన్నారు...వెళ్ళవద్దన్నదీ ఆయనే; వెళ్ళమన్నదీ ఆయనే; అంతా బాగానే వున్నారు; మధ్య నేనే దవటనయ్యాను' - అంది కళ్లు తుడుచుకుంటూ సుమిత్ర...

'భస్.. నువ్వు దవట వేలాగవుతావమ్మా . ఏమాత్రమయినా... నేనో మా తమ్ముడో అవ్వాలి; ఎంచేతనంటావా? మా యిద్దరకూ మాటామాటా వచ్చి మాటాడుకోవటం మానేశాం; నేడు తిరిగి మాటాడుకున్నాం; అంతే"——

'మాటా మాటా యెందుకూ?' - సుమిత్ర ఆదుర్దాగా అడిగింది.. 'ఏంవుంది. పనిలేక . తాను హెడ్ గుమాస్తా గనక, తన మాట నెగ్గాలని ఈయన అనుకొన్నారు; తనమాట నెగ్గాలని ఆయన అనుకొన్నారు. హెడ్ గుమాస్తా యేగా.. అధికారి... ఈయన తన యిష్టం వొచ్చినట్లుగా చేశారు...ఆయనకు కోపంవచ్చి - నిన్ను శాసించారు ' - అంది కమలమ్మ...

పూర్వపుబాధ అంతా మరచిపోయి: "ఇంతకీ మాటా, మాట ఎందుకు వచ్చిందీ?" అని అడిగింది సుమిత్ర

'మొన్న ఒకటో తారీఖున చెక్ వచ్చిందమ్మా; ఆఫీసరు లేడు; ఇన్‌ఛార్జి నేనే; మీ ఆయన వెంటనే చెక్ క్యాషు చేయమన్నాడు; ఈదినం వద్దు రేపు చేద్దామన్నాను అంతే.. ఆతర్వాత మాటమీద మాట వచ్చింది . ఇద్దరంకూడా యిష్టం వచ్చినట్లుగా వాదులాడుకొన్నాం; చెక్ మర్నాడే క్యాషు చేశాననుకో ... కాని ఆనాటినుంచీ నాతో మాటాడటం మానుకున్నాడు మీ ఆయన ... నేనూ అంతగా పట్టించుకోకుండా వూరుకుండిపోయాను. కాని ప్రొద్దుట . మీ అక్కయ్యచేసిన హడావుడిని పునస్కరించుకొని ఆఫీసులో నా ధోరపాటు ... మరోవిధంగా అనుకోవద్దు తమ్ముడూ, - అన్నా ... ఇంకేముంది ... అంతే' - అన్నాడు...రామమోహన్...

'మీ పట్టుదలలు బాగా నేవున్నాయ్... కాని. .మధ్య మేం యిరుక్కుపోయాం' - అంది కమల. .

'ఇరుక్కుపోటం యేమిటమ్మా.. నిష్కారణంగా మిమ్మల్ని దూషించాను; పైగా శాసనాలతో దవడలు సాపు చేయించుకొన్నాను' - అంది సుమిత్ర...

'పోనీలే యిప్పటికయినా ... బయటపడ్డాం...కానీ తమ్ముడి కంత తీవ్రత పనికి రాగు .. అది యెప్పటికయినా ప్రమాదకరమే' - అన్నాడు రామమోహన్ ..

'నిజం' - అంది కమల

'అవన్నీ ఆలాగుంచు ... వెంటనే పత్రికలు తీసుకెళ్లకపోతే మరేం వస్తుందో -' అంది నవ్వుతూ సుమిత్ర ..

కమల పత్రికలు తెచ్చియిచ్చింది...

వెళ్తూ. 'ఓమారు ఆలా రావమ్మా'-అంది సుమిత్ర..

'అలాగే.. మరి ఆటం కాలుతీ రాయిగా'- అని నవ్వింది కమల —. ★

★ విచిత్రవ్యక్తి ★

మూలం: మార్క్‌ట్వేన్

అనువాదం: నండూరి రామమోహనరావు

వెల రూ. 1-8-0

పోష్టు ఖర్చులు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, ★ మద్రాసు-1.

నాగసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది మేహము,నికొక్క,నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము——

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోష్టేజి 15 అ. పి. వి ఏ ద్వారా పంపబడును. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.